01ATP01FF_01ATP01FF.qxd 01-08-2024 PM 10:39 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 02 ఆగష్టు 2024 పేజీలు : 04

మాది పేదల ప్రభుత్వం.. ప్రజలకు అండగా ఉంటాం..

ప్రజా వేదిక సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎంపి పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

-కష్ట పడతాం రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతాం.. పేదలకు పంచుతాం
- వైసీపీ హయాంలో అప్పులు ఫుల్ ఆదాయం నిల్
- నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమగా చేశారు..
- గుండుమలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబునాయుడు

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో

అసమర్థత, అవినీతితో వైసీపీ ప్రభుత్వం రాయలసీమకు అన్ని విధాలా అన్యాయం చేసిందని సిఎం నారాచంద్రబాబునాయుడు అన్నారు. సీమ రైతులకు కనీసం డ్రిప్ సబ్సిడి కూడా ఇవ్వలేదని, వారి మీడియాకు మాత్రం ప్రకటనల రూపంలో 403 కోట్లు దోచిపెట్టారని, ఇది ఎవరి సొమ్ముని ఇచ్చుకున్నారని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై నిధులు ఖర్చు చేయకుండా సర్వే రాళ్లపై తన బొమ్మలకు జగన్ రూ.700 కోట్లు తగలేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆదాయం నిల్.. అప్పులు ఫుల్ అని అన్నారు. ఐదేళ్లలో రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పులకు వడ్డీ రూపంలో ప్రతి యేటా రూ.72వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రానున్న ఐదేళ్లలో కష్టపడి రాష్ట్ర ఆదాయాన్ని పెంచి పేదలకు పంచుతామని స్ఫష్టం చేశారు. సత్యసాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం, గుండుమల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. రామన్న, ఓబుళమ్మ అనే వృద్దులకు వారి ఇంటికెళ్లి పింఛను అందించారు. అనంతరం రంగనాథ్ అనే రైతుకు చెందిన మల్బరీ పంటను పరిశీలించి షెడ్డులో పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించారు. గ్రామాన్ని కలియ తిరిగి ప్రజలకు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మొదటగా ఎల్లరూ చెన్నా గిదురా అని కన్నడలో పలకరించారు.

ఓబులమ్మకు పెన్షన్‌ను అందజేస్తున్న ముఖ్యమంత్రిచంద్రబాబు

ఈ పేదల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది :

ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు జవాబు దారి తనంతో ఉంటుంది. ఈ ప్రభుత్వం ఏం చేసినా మీ అందరికీ తెలియజేసి చేస్తుంది.చరిత్రలో మొదటిసారి ఒకే రోజు 97 శాతం పింఛన్లు పంపిణీ చేశాం. అర్హులందరికీ ఇంటి వద్దే పింఛన్లు అందించాం. నేను కూడా నేరుగా వచ్చి పింఛన్లు అందించానన్నారు. మీ పట్ల బాధ్యతగా, జవాబుదారీ తనం, అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. దేశంలోనే పింఛన్ల పంపిణీని మొదట ప్రారంభించింది ఎన్టీఆర్ ఎన్టీఆర్ రూ.35 ఇస్తే దాన్ని నేను 75 చేశానన్నారు. 2014లో అధికారంలోకి వచ్చాక రూ.200 నుంచి వెయి్యకి పెంచి తర్వాత 2వేలు చేశానన్నారు. ఇప్పుడు రూ.3వేలు నుంచి 4వేలు ఒకేసారి పెంచామన్నారు. ఏ ప్రిల్, మే, జూన్ నెలలవి కూడా కలిపి జులై నెలలో రూ.7వేలు అందించామన్నారు. దివ్యాంగులకు రూ.3వేలు నుంచి 6వేలకు ఒకేసారి పెంచామన్నారు. శాశ్వత వికలాంగులుగా ఉన్న వారికి రూ.15వేలు అందిస్తున్నామన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి రూ.10వేలు అందిస్తున్నామన్నారు. బాధ్యత గల ప్రభుత్వం అందరినీ ఆదుకుంటోంది. గత నెల రూ.4,408 కోట్లు ఈ నెల రూ.2,730 కోట్లు పింఛను రూపంలో లబ్దిదారులకు అందించామన్నారు. యేడాదికి రూ.33,500 కోట్లు పింఛన్లకు ఖర్చు చేయబోతున్నాం అన్నారు. ఈ గుండుమల గ్రామంలోనే 398 మందికి రూ.16.82 లక్షలు ఇస్తున్నామంటే అది పేదలపై మా ప్రభుత్వానికి ఉన్న ప్రేమ. ఈ ప్రభుత్వం పేపదల ప్రభుత్వం, మీకు అండగా ఉంటుందని అన్నారు.

గత పాలకులు విలాసాలకు అలవాటు పడ్డారు :

చరిత్రలో ఎప్పుడూ లేనంతటి విజయాన్ని అందించిన ఘనత మీకే దక్కుతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14కు 14 ఎమ్మెల్యేసీట్లు, 2 ఎంపి సీట్లు గెలిపించారు. కూటమికి 164 సీఉట్ల ఇచ్చి వైసీపీకి 11 మాత్రమే ఇచ్చారన్నారు. ఆ 11లో 7 సీట్లు కూడా సీమ నుండే వారికి వచ్చాయి. రాయలసీమ ద్రోహం చేసిన వ్యక్తికి 7 సీట్లు ఇచ్చారు. పాలన ఎలా ఉండకూడదో గత ఐదు సంవత్సరాలు మీరు చూశారు. పాలన ఎలా ఉండాలో కూటమి ప్రభుత్వం చూపిస్తుందన్నారు. గడిచిన ఐదేళ్లలో చరిత్రలో చూడని నష్టాన్ని చూశామన్నారు. అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. పేదలకు ఇళ్లు కట్టకోవడానికి డబ్బులు ఇవ్వలేదు కానీ రూ.500 కోట్ల రుషికండపై ప్యాలెస్ కట్టుకున్నారన్నారు. మనం ఏమన్నా రాజులమా, నియంతలమా..? నా పర్యటనలో హంగామాలు ఉన్నాయా.. పరదాలు కట్టామా చెట్లు నరికామా.. ఎవరైనా అరెస్టు చేశామా.. అందుకే చెప్తున్నా మేము పాలకులం కాదు సేవకులం అన్నారు.

రతనాల సీమ చేసే బాధ్యత మాది :

ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు జిల్లా, నీళ్లు లేక కరువుతో అల్లాడుతుంటే పశువుల కోసం ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. నీళ్లిస్తే బంగారం పండించే రైతాంగం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉంది. నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమ చేశారు.. ఆ రాళ్ల సీమను మళ్లీ రతనాల సీమ చేసే బాధ్యత మాది అన్నారు.

అపద్దాలతో బతికి పోవాలనుకుంటున్నారు :

కొంత మందికి అబద్దాలు చెప్పడం పుట్టుకతో వచ్చిన విద్య, వాటితోనే బతికి పోవాలనుకుంటున్నారు. వారి మాటలు నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లే ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో మీ మొహంలో నవ్వుందా..? పర్యటనకు వస్తే స్కూళ్లన్నీ మూయించారు. ఇప్పుడు మేం మూయించామా.. బలవంతంగా జనాన్ని తరలించారు.. ఇప్పుడు మేము తరలించామా అని ప్రశ్నించారు.

సీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం:

2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టులపై రూ.68వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. కానీ గత ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది..? మడకశిరకు హంద్రీనీవా కాలీఉవ నేనే తీసుకొచ్చి నీళ్లు ఇచ్చానని గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేకపోతుండడంతో ఇన్‌పుట్ సబ్సిడి విధానాన్ని నేనే ప్రారంభించా, ఇతర జిల్లాల్లో పింఛను తీసుకునే వారికి కనీస భూమి ఐదు ఎకరాల లోపు ఉండాలి, కానీ ఈ జిల్లాలో పింఛన్ తీసుకునేవారికి 10 ఎకరాలు ఉండొచ్చనే నిబంధనను తీసుకొచ్చామన్నారు.

నా సంకల్పం పేదరికం లేని దేశం పేదరికం లేని రాష్ట్రం.. పేదరికం లేని గ్రామం.. నా సంకల్పానికి మీరంతా అండగాఉండాలి. ఈగ్రామంలో ఎన్నికల్లో టిడిపికి మెజార్టీ వచ్చింది. ఎంఎస్.రాజు పోరాట యోధుడు, ఇప్పుడు అభివృద్ధి కోసం పోరాడుతారు. మడకశిరకు ఏం కావాలో అది చేస్తామన్నారు. అనంతపురం జిల్లాను అగ్రభాగాన పెట్టే బాధ్యత మేం తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

వర్షంలో కొనసాగిన చంద్రబాబు ప్రసంగం

- ఒకవైపు వర్షపు జల్లులు.. మరోవైపు చంద్రబాబు ప్రసంగం - ఇది గుండుమలలో ప్రజావేదిక తీరు
- తడిసి ముద్దైనా ఆసక్తిగా ప్రసంగాన్ని విన్న ప్రజలు - గ్రాండ్ సక్సెస్ అయిన సభ

వర్షంలోనే కొనసాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం, వర్షంకి తడిసి ముద్దైన ఎంపిలు, ఎమ్మెల్యేలు

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామంలో గురువారం సాయంత్రం ఆసక్తి కర సంఘటన చోటు చేసుకుంది. ఒకవైపు జోరున వర్షం కురుస్తున్నా.,. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రజలు తడిసి ముద్దైనా తాను కూర్చున్న కుర్చీలనే గొడుగులుగా పెట్టుకుని ఉత్సాహబరితంగా సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. వర్షం రావడం సుభ సూచికం అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఒకవైపు వైసీపీ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబునాయుడు ప్రజల హర్ష ధ్వనుల మధ్యప్రకటించారు. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పింఛన్లు పంపిణీ చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు గుండుమల గ్రామానికి వచ్చారు. గ్రామంలో శ్రీశైలం పర్యటనను ముగించుకుని ప్రత్యేక హెలీ క్యాప్టర్‌లో గుండుమలకు వచ్చారు. ఈ సందర్భంగా గుండుమల గ్రామంలో మల్బరీ షెడ్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. వృద్దులకు వృద్దాప్య పెన్షన్లు ఇంటికే వెళ్లి పంపిణీ చేశారు. సాయంత్రం 3.35 గంటలకు గుండుమల గ్రామంలో కరియమ్మ దేవాలయం పక్కన ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, ఎంపి బికె పార్థసారథి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబునాయుడు ప్రజా వేదికలో ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. తదనంతరం దాదాపు 45 నిమిషాలపాటు తన ప్రసంగాన్ని అనర్గలంగా కొనసాగించారు. ఈ సమయంలో 4:30 గంటలకు సీఎం ప్రసంగాన్ని ప్రారంభించి 5:30 గంటలకు ముగించారు.

వర్షంలోనూ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వింటున్న ప్రజలు

సీఎం ప్రసంగం కొనసాగినంత సేపు రెండు మూడు సార్లు భారీ వర్షం, ఇతర సమయాల్లోచిరుజల్లులు పడుతూనే ఉన్నాయి, వేదికపై ఉన్న మంత్రులు సత్యకుమార్, సబిత, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర నేతలంతా తడిచి ముద్దయ్యారు. చంద్రబాబు మాత్రం వర్షంలో సెక్యురిటీ గార్డులు గొడుగు పట్టారు. ఇదే సమయంలో సభకు హాజరైన మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, ఎంపిలు బికె.పార్థసారథి, ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి తదితర నేతలు కూడా వర్షంలోనే తడిసి పోయారు. ఏదిఏమైనా వర్షంలోనే సీఎం ప్రసంగం కొనసాగడం విశేషం. ఇదిలా ఉండగా గుండుమలలో ప్రజావేదిక కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయిందని చెప్పవచ్చు. వర్షంలో ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా తడిసిపోయారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

కలెక్టర్, ఆర్డిఓలతో కలిసి లబ్దిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

- అంతరగంగలో మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ
- పెన్షన్‌పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్డిఓ

కూడేరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ఇప్పేరు పంచాయితీ అంతర్గంగ గ్రామంలో గురువారం రోజున నూతన రాష్ట్ర ఆర్థిక మంత్రిపయ్యావుల కేశవ్ అధ్యక్షతన గ్రామ సర్పంచు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, ఆర్డిఓ శ్రీనివాసులు రెడ్డి, పెన్షన్‌పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అంతర్గంగలో ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్దిదారులైనటువంటి వృద్దులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక పెన్షన్‌పండుగలాగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఇంటి వద్దకు వెళ్లి వృద్దులందరికీ పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ పంపిణీ మొదలైంది. ఇప్పుడు దాదాపు ఉదయం 11:30 గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా దాదాపు 84.5శాతం పూర్తి చేయబడింది. అంటే సమయం 12 గంటలలోపు పింఛన్ పంపిణీ మొత్తం పూర్తి చేసే అవకాశం ఉంది. అంటే సమయం 12 గంటలలోపల పింఛన్ పంపిణీ మొత్తం పూర్తి చేసే అవకాశం ఉంది. అంటే ఒక నెల లోపల ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలను నెరవేరుస్తూ నేడు 12 గంటల సమయానికి 4వేలు పింఛను లబ్దిదారులు ఇంటి వద్దకు వెళ్లి వృద్దులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. కొందరు అధికార యంత్రంతో పెన్షన్ పంపిణీ చేయడం సాధ్యం కాదన్నారు. కానీ అది సాధ్యమే అని నిరూపించారు. అధికార యంత్రాంగం తోటి పూర్తిగా మధ్యాహ్నం రెండు మూడు గంటల సమయానికి పంపిణీ పూర్తి చేసి చూపించామన్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి ఎన్నిక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెంచిన మొత్తాన్ని అనుకున్న సమయానికి లబ్దిదారులకు వృద్దులకు పెన్షన్ అందేలాగా ఆర్థిక శాఖ తరపున ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఓబులేసు, అరవకూరు ప్రసాద్, నరేష్, కూడేరు సర్పంచు మీనుగా లలితమ్మ, కలగళ్ల బోయ జయరాం, వెంకటేషులు, బోయ ఈశ్వరయ్య, జయప్రకాష్‌గౌడ్, బాట వెంకటేష్, కొత్తపల్లి బొమ్మయ్య, చిన్న ఈశ్వరయ్య అంకె బీమా, ఎంఎం హళ్లి దేవేంద్ర, జయపురం సంగప్ప, పరంధామ, ఏఎన్ఎం సావిత్రి ఆశాలు, పెన్షన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పెన్షన్ల పంపిణీ

- 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి
- తపోవనంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్
-పెన్షన్ల పంపిణీని మానిటర్ చేసిన జిల్లా కలెక్టర్

పెన్షన్ అందచేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 1 ప్రభాతవార్త

జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఉదయం అనంతపురం నగరంలోని తపోవనంలో వున్న స్టేట్‌బ్యాంకు వెనుక వీధిలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో లబ్దిదారులకు పెన్షన్లను అందచేయాలన్నారు. లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలన్నారు. ఇందులో భాగంగా సర్వర్, ఐరిష్, బయోమెట్రిక్‌లో ఏమైనా సమస్యలు వున్నాయా అంటూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, ఎంపిడిఓ పుల్లయ్య, డిటి పునీత్, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీని మానిటర్ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి భవనం నుండి జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మానిటర్ చేశారు. ఈ సందర్భంగా వెనుకబడిన మండలాలు వేగంగా పెన్షన్ల పంపిణీ చేపట్టేలా చూడాలని క్షేత్రస్థాయిలో అధికారులు అలసత్వం వీడి పనిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిఆర్‌డిఎ పిడి, ఏపిడి, ఏపిఎంలతో నిత్యం మానిటర్ చేస్తూ ఆయా మండలాల్లో జరుగుతున్న పెన్షన్ల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ల పంపిణీకి ఎవరైనా హాజరు కాకపోతే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 100 శాతం పెన్షన్ల పంపిణీ గురువారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, ఏపిడి ఈశ్వరయ్య, సూపరింటెండెంట్ జిలానీ, ఏపిఎంలు, డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.

వినేవారు లేక..వేదన తీరక..!

- తీరుమారని అధికారులు..రూపుమారని సమస్యలు - రెవెన్యూ సమస్యల యాతన..తీరని ప్రజా వేదన



ఖాలీగా దర్శనమిస్తున్న తహసీల్దార్ కార్యాలయం

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 1, ప్రభాతవార్త

యాడికి తహసీల్దార్ కార్యాలయ అధికారులు తరచూ అందుబాటులో లేకపోవడంతో పాలన ముందుకు వెళ్లడం లేదు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రెండు నెలల పాటు ఎన్నికల హడావుడిలో మునిగి తేలిన అధికారులు ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థలో మార్పు చేర్పుల పేరుతోనూ, బదిలీల తతంగం పేరుతోనూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చొరవ చూపడం లేదు. ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వీఆర్వో, ఆర్ఐ, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, కంప్యూటర్ ఆపరేటర్‌తో సహా అందరూ అందుబాటులో ఉంటేనే ఒకే రోజులో సమస్య పరిష్కారమయ్యేది. కానీ వీరిలో ఒకరుంటే ఒకరు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. అధికారుల తీరు మారకపోవడంతో సమస్యల రూపు మారడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఃసమస్యల యాతన..తీరని వేదన

ఃఃపెండేకల్లు రిజర్వాయరుకు సంబంధించిన పునరావాస గ్రామమైన వి.పెండేకల్లుకు చెందిన సుదర్శనరెడ్డి ఇంటిస్థలం మంజూరు కోసం నెలల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదని కుటుంబ సభ్యులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

ఃఃకేశరాయునిపేటకు చెందిన రామసుబ్బారెడ్డి తన ఇంటి స్థలం సమస్యకు పరిష్కారం చూపండని రెవెన్యూ అధికారుల చుట్టూ గత కొన్ని నెలల నుంచి తిరుగుతున్నా క్షేత్రస్థాయిలో పరిశీలనతో సరిపెట్టారే తప్ప సామరస్య పరిష్కారం చూపలేదు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఇటీవల రెవెన్యూ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది.

ఃఃయాడికికి చెందిన అనిల్‌కుమార్‌రెడ్డి అనే యువకుడు స్థిరాస్తి వ్యాపారంలో భాగంగా కొన్న భూములకు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వీటికి పరిష్కారం చూపమని, కనీసం ఎలాంటి ధృవీకరణ పత్రాలు తీసుకొని రావాలో, ఎవరికి మొరపెట్టుకోవాలో తెలపండి అని అడిగినా అవగాహనలేని సమాధానాలే ఎదురవుతున్నాయి. నెలల తరబడి

మిగతా 3లో...

తుంగభద్రకు మళ్లీ పోటెత్తిన వరద

- మళ్లీ నీట మునిగిన కంప్లీ వంతెన రహదారి.... తీర ప్రాంతాల్లో పంటలు జలమయం

తుంగభద్ర నదికి వరద పోటెత్తడంతో దిగువకు 33 క్రస్ట్ గేట్లు తెరిచి నీరు వదిలినప్పటి దృశ్యం

నీట మునిగిన పురాతన రాతి మండపాలు

బళ్లారి, ఆగస్టు01, ప్రభాతవార్త

తుంగభద్ర జలాశయానికి మరొకసారి ఇన్‌ఫ్లో పెరగడంతో గురువారంనాడు 33 క్రస్ట్ గేట్ల ద్వారా 1.78 లక్షల క్యూసెక్కుల నీరు నదిలోకి వదిలారు. రెండు రోజులక్రితం వరదనీరు తగ్గుముఖం పట్టడంతో కంప్లీ-గంగావతి వంతెన రోడ్డుపై వాహనాల రాకపోకలు స్వల్పంగా ప్రారంభం కాడడంతో వరదనీటి ప్రవాహం తగ్గినట్లేనని ప్రజలు భావించారు. అయితే తిరిగి జలాశయానికి వరదనీరు పోటెత్తడంతో అపారస్థాయిలో నీటిని దిగువకు వదిలారు. దీంతో తుంగభద్ర నదితీర ప్రాంతాలు జలమయమయ్యాయి. హంపీలో ప్రమాదకర స్థాయిలో వరదనీటి ప్రవాహం హంపీ పురవీధుల్లోకి చేరుతుండడం కనిపించింది. నది సమీపంలో ఉన్న పురాతన మండపాలు నీట మునిగాయి. చారిత్రక పురందరదాసు మండపం పూర్తిగా మళ్లీ మునిగిపోయి కనిపించింది. శ్రీ విరుపాక్షేశ్వరస్వామి దేవాలయం స్నానఘట్టం వద్ద గల వైదిక మండపంతో పాటు కొన్ని స్మారకాలు నీట మునగడంతో పర్యాటకులు, స్థానికులు రాకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. రఘునందనతీర్థ బృందావనం, సుగ్రీవుడి గుహ, సీత చీర చెంగు ప్రాంతం, విష్ణు దశావతార శిల్పాలు, కోటి లింగాలు వరదముంపుకు గురయ్యాయి. ధార్మిక విధి విధానాలు నెరవేర్చుకునే మండపం, స్నానఘట్టం, విష్ణు మండపం, తుంగాహారతి స్థలం, ఖాళీ వంతెన మండపాలు కూడా జలావృతమయ్యాయి. హంపీలో ప్రసిద్ధమైన కోదండ రామస్వామి దేవాలయంలోనికి మళ్లీ నీరు చేరింది. దీంతో దేవాలయం వద్దకు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు నిర్మించారు. విజయ విఠ్ఠల దేవాలయం, రాతితేరు, స్మారకాల వీక్షణకు అచ్యుతరాయ దేవాలయం మార్గాన్ని పర్యాటకుల కోసం అనుకూలం కల్పించారు. తుంగభద్ర నది ఉధృతంగా సుడులు తిరుగుతూ ప్రవహిస్తుండడాన్ని చూసేందుకు పర్యాటకులు వేల సంఖ్యలో హంపీకి చేరుకుంటుండడం కనిపించింది. టీబీ డ్యాం మొత్తం 33 గేట్లను మళ్లీ తెరవడంతో జలాశయం వీక్షణకు ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా ప్రస్తుతం ఇన్‌ఫ్లో 1.58 లక్షల క్యూసెక్కుల నీరు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. శుక్రవారం నాటికి 2 లక్షలు ఇన్‌ఫ్లో నీటిని దిగువకు వదిలే అవకాశం ఉంది. దీంతో హంపీలోని ఎదురు బసవన్న మండపం వరకు నీరు చేరవచ్చని అధికారుల అంచనా.

02ATP27_02ATP27.qxd 01-08-2024 PM 10:29 Page 1

ధూమ్‌దామ్ కెపిఎల్ జట్ల జెర్సీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని

జెర్సీలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ధూమ్‌ధామ్ కెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్ల యొక్క జెర్సీలను కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆవిష్కరించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు

పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

శెట్టూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వారి అవసరాలను గుర్తించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల ఒకటో తారీఖు పెంచిన ఎన్టీఆర్ భరోసా భద్రత పింఛన్ మొత్తాన్ని అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబబునాయుడు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 3వేల రూపాయలను ఐదేళ్లకు పెంచారాని, కానీ ఏ ప్రభుత్వంకూడా చేయని విధంగా ఒకే సారి 4వేల రూపాయలకు పెంచి ఇంటి లబ్దిదారులకు ఇంటి వద్దకే ఇచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానిది, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మరిస్వామి, తెలుగు యువత నాయకులు ఖాదర్‌వలీ, యువ నాయకుడు సోమనాథ్, తదితరులు పింఛన్‌దారులు పాల్గొన్నారు.

హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు

పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వాల్మీకి సునీల్‌కుమార్ పుట్టిరోజు వేడుకలు తెలుగుదేశం ప్రజా వేదిక కార్యాలయం లో శాసనసభ్యులు అమిలి నేని సురేంద్రబాబు దేవినే ని అవినాష్‌ల సమక్షంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మొరేపల్లి మల్లికార్జున, లక్ష్మినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి.రమేష్‌బాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మురళీ, అబ్దుల్ రహీం, గొర్ల గోవింద్, పాపంపల్లి రామాంజినేయులు, గొల్ల రమేష్, మండల అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్లు, అచుపల్లి తిప్పేస్వామి, రాజశేఖర్, బసవరాజు, మహేష్, రామాంజినేయులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎంసి సందీప్, మణితేజ, శ్రీనివాసులు ఇర్ఫాన్, గోపాల్, ఎర్రిస్వామి తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

బోరంపల్లి గ్రామంలో పెన్షన్ ప్రారంభం

- ఒకే కుటుంబంకు 40వేలు అందజేత

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని బోరంపల్లి గ్రామంలో టిడిపి నాయకులు, అధికారులు కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు పంపిణీ ప్రారంభించారు. గ్రామానికి చెందిన బులుగుండ్ల ఎర్రిస్వామి కుటుంబంలో నిర్మలమ్మ, అంజలి, అనంతలక్ష్మి, ఎర్రిస్వామికి కలిసి 40వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మారెప్ప, రంగారెడ్డి, సర్మాస్ మల్లికార్జున పంచాయితీ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వేణుగోపాల్

బ్రహ్మసముద్రం, ఆగస్టు 1 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న దృశ్యం

మండలంలోని నాగిరెడ్డిపల్లి అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించిన డిడబ్ల్యూఎఎంఎస్ పిడి వేణుగోపాల్‌రెడ్డి, మూడు కిలోమీటర్లలో 1200 మొక్కలను నాటారు. కానుగ, వేప మొక్కలు నాటడం జరిగింది. వర్షాభావ పరిస్థితుల్లో మొక్కలకు నీరు కాపలా చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దాసనాయక్, ఆఓఆర్‌డి వెంకటనాయుడు, ఎపిఓ అవినాష్ పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నాయకురాలి మృతికి నివాళులు

బ్రహ్మసముద్రం, ఆగస్టు 1 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని ఎరడికెర గ్రామానికి చెందిన ఎంపిటిసి మారు తమ్మ గ్రాండ్ మదర్ టిడిపి నాయకురాలు పెద్దక్క అనారోగ్యంతో మృతిచెందారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి బ్రహ్మసముద్రం మండలం కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఎరడికెర గ్రామానికి చేరుకుని పెద్దక్క మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం పెద్దక్క కుటుంబ సభ్యులను పరామర్శించి టిడిపి పార్టీ ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి స్వాగతం ఫలికిన కాలవ...

ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, ఆగస్టు 01 ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలోని గుండుమల గ్రామంలో గురువారం సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి కి స్థానిక ఎమ్మెల్యే కాలవశ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతంఫలికారు. ఉమ్మడి అనంతపురంజిల్లా శాసనసభ్యులు, టిడిపి నాయకులతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి

కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి..

కణేకల్లు, ఆగస్టు 01 ప్రభాతవార్త:

ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి అన్నారు. కణేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త మరిగౌడ ఇంటిలో ఐదు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని కణేకల్లు పోలీసులు కూడా ఫిర్యాదు చేసినట్లు వైసిపి నాయకులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి వైసిపి గురువారం మరిగౌడ స్వగృహంకు చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని సమస్యలను శాంతియుతంగా పరిక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ రూరల్ బ్యాంకు అధ్యక్షులు తిమ్మప్ప చౌదరి, మారంపల్లి మారెన్న, చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, వైసీపీ కన్వీనర్ కేశవరెడ్డి, రచ్చిమర్రి నాగరాజు, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, ఆర్కే బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ

ఫించన్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపిపి ఎన్.పుష్పావతి

డి.హీరేహాళ్, ఆగస్టు 01 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మాజీ ఎంపిపి ఎన్.పుష్పావతి లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పంపిణీ చేసినట్లు ఆమె చెప్పారు. మండల కేంద్రంలోని సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులు, విబిన్న ప్రతిబావంతులు, వితంతువులు తదితరులకు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒకటవ తేదీనే ఉదయం లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్లి ఫించన్లు పంపిణీ చేయడం హర్షిచదగ్గ విషయమన్నారు. మండల పరిధిలోని ఓబుళాపురం, మడెనహాళ్లి, గొడిశెలపల్లి, కాదలూరు, కల్యం, సోమలాపురం తదితర గ్రామాల్లో తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్వేత, గవిసిద్దేశ్వర సమైఖ్య మహిళా సంఘం సభ్యులు, ఖాసీంపీర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

రాయదుర్గం, ఆగస్టు 01 ప్రభాతవార్త:

ఆత్మహత్య చేసుకున్న వీరన్న

పట్టణంలోని సిండికేట్ బ్యాంకు పక్కవీధి లో నివాసం ఉంటున్న ఉడిపి వీరన్న(50) అనే వ్యక్తి గురువారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉడిపి వీరన్న తన భార్యతో కలిసి ఓ ఇంట్లో అద్దెకు నివాసం ఉంటున్నాడన్నారు. గురువారం ఉదయం సుమారు 8.30గంటల సమయంలో ఇంట్లో భార్య ఉండగా బయట గడిపెట్టి కారిడార్‌లోని ఇంటిపై కప్పు ఇనుప గరండాకు తాడుతో ఉరివేసుకున్నాడన్నారు. స్థానిక కొంతసేపటి తర్వాత గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడు కుటుంబ సమస్యలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గతంలో హోటల్ పెట్టుకొని జీవనం సాగించేవాడని స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేత్రపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

తల్లులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సూపర్‌వైజర్ అంజినమ్మ

రాయదుర్గం, ఆగస్టు 01 ప్రభాతవార్త:

గుమ్మఘట్ట మండల పరిధిలోని నేత్రపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీవరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తుండటం తెలిసిందే. ఈ కార్యక్రమానికి గుమ్మఘట్ట మండల సూపర్‌వైజర్ అంజినమ్మ ముఖ్యఅతిథిగా హాజరై తల్లులను ఉద్దేశించి ప్రసంగించారు. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని ఆమె తల్లులకు సూచించారు. ఈ పాలు అమృతంతో సమానమని, తల్లిపాలను బిడ్డ పుట్టిన వెంటనే పట్టిస్తే తల్లిని క్యాన్సర్ బారి నుండి కూడా రక్షిస్తుందని ఆమె పేర్కొన్నారు. బిడ్డకూడా త్వరగా కోలుకుటుందని ఆమె పేర్కొన్నారు. తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాలను కూడా అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుళ, బాగ్యమ్మ, నెహ్రూని తదితరులు పాల్గొన్నారు.

1వవార్డులో పెన్షన్ల పంపిణీ

హిందూపురం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

పెన్షన్లు పంపిణీ చేస్తున్న అంజినప్ప

హిందూపురం మున్సిపాలిటీలోని 1వవార్డులో గురువారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప చేతుల మీదుగా లబ్దిదారులకు ఫించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక మరింత వేగంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని 1వతేదీ పొద్దుపుట్టకనే పెన్షన్లను లబ్దిదారుల వద్దకే చేర్చడం మంచి కార్యక్రమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

హిందూపురం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

మృతి చెందిన వ్యక్తి

హిందూపురం రైల్వేస్టేషన్ పరిధిలోని రంగేపల్లి సమీపంలో గురువారం తెల్లవారుజామున రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుతునికి 30 నుండి 40 సంవత్సరాల మధ్య వయసు వుంటుందని మృతుని ఆచూకి తెలిపిన వారు 9398866299, 9490798793కి సమాచారం అందించాలని రైల్వే ఎస్ఐ బాలాజీనాయక్ తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

హిందూపురం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మందకృష్ణమాదిగ ఎస్‌సి వర్గీకరణపై పోరాడుతున్నారని దీనికతోడు బిజెపి అధిష్టానం కూడా ఎస్‌సి వర్గీకరణపై కట్టుబడి వుందని, సుప్రీంకోర్టు తీర్పు హర్షించతగ్గ విషయమని ఆయన అన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాటంలో భాగంగా ఎంతో మంది అమరులయ్యారని పోరాటం చేసి విజయం సాధించిన వారందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఉదయం ఆరుకే పెన్షన్ పంపిణీ చేసిన తెలుగు తమ్ముళ్లు

ఫించన్లు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

కణేకల్లు, ఆగస్టు 01 ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా ఉన్న తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీన ఉదయం ఆరు గంటల నుండి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజు మాట్లాడుతూ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నామని అన్నారు. వాలంటరీ వ్యవస్థ లేకున్నా పెన్షన్ లబ్దిదారులైన అవ్వతాతలకు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉదయం ఆరు గంటల నుండి లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, నాగభూషణం, అనిల్, ఎల్ఐసి గోపాల్, రైతు డిపో చాందుబాష, నాగరాజు, తిప్పేస్వామి, బిటి రమేష్, జిలాన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

మాట్లాడుతున్న సిడిపిఓ వనజ అక్కమ్మ

కంబదూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వనజ అక్కమ్మ అన్నారు. కంబదూరు మండల గూళ్యం గ్రామంలో గురువారం అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వనజ అక్కమ్మ మాట్లాడుతూ.. బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బ్జికు తాగించకూడదని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి సమస్యలపై చంద్రబాబుకు వినతి

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 01 ప్రభాతవార్త

పుట్టపర్తి మండలంలో నెలకొన్న సమస్యలు మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలపై తెలుగుదేశం మున్సిపల్ ఫోర్‌లీడర్ రత్నప్ప చౌదరి చంద్రబాబుకు విన్నవించారు. సామాజిక ఫెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన పలు విషయాలను వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు మకమ్మత్తులకు, నూతన రోడ్లు ఏర్పాటుకు రోడ్లు వేయకనే బిల్లులు దండుకున్నారని, పురపాలక సంఘంలో ప్రజలకు చెత్తబుట్టలు పంపిణీ చేయకనే చేసినట్లు చూపి బిల్లులు కాజేశారని, పారిశుద్య విభాగంలో ఆరు యంత్రాలను కొనుగోలు చేసి వాటితో పనిచేయకుండా మూలన పడేశారని వాటి మరమ్మత్తుల కోసం ఐదు లక్షల రూపాయలు బిల్లులు మంజూరు చేసినట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పాటు పుట్టపర్తి ఆధ్యాత్మిక కేంద్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ముఖ్య మంత్రి చంద్ర బాబుతో ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి

జగన్‌ను కలిసిన నాయకులు

హిందూపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త



పార్టీ చీఫ్‌తో రాము, రంగప్ప

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పార్టీ హిందూపురం మండల కన్వీనర్ రాము, రాష్ట్ర కార్యదర్శి మీసాల రంగన్న కలిశారు. తాడేపల్లిలో గురువారం జగన్‌ను కలిసి మర్యాదపూర్వకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా హిందూపురం ప్రాంతంలో పార్టీ అంశాలపై మాట్లాడినట్లు రాము తెలిపారు.

దూరదర్శన్‌లో తల్లిపాల విశిష్టతపై డాక్టర్ కేశవులు

దూరదర్శన్ ఛానెల్‌లో పాల్గొన్న దృశ్యం

హిందూపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వతేదీ వరకు జరుపుకుంటున్న క్రమంలో గురువారం కర్ణాటకలోని గుల్బర్గాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలకు హిందూపురంకు చెందిన బిపిఎన్ఐ జాతీయ కార్యవర్గసభ్యులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ కేశవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుల్బర్గా దూరదర్శన్ టివి ఛానెల్ కేంద్రంలో జరిగిన ప్రత్యేక అవగాహన, చర్చ కార్యక్రమానికి కేశవులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అక్కడే మెడికల్ కళాశాల ప్రముఖ డాక్టర్లు, జిల్లా డిప్యూటి కమీషనర్, తదితర అధికారులు ఈ వారోత్సవాల్లో పాలుపంచుకున్నారు. బిడ్డ ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, అవి బిడ్డ ఎదుగుదలకు అమృతంతో సమానమని తదితర అంశాలను డాక్టర్ వివరించారు.

సుప్రీంకోర్టులో ఎస్‌సి వర్గీకరణను సమర్థించడం పట్ల హర్షం

లేపాక్షి, ఆగస్టు 1 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

దేశవ్యాప్తంగా ఎస్‌సి వర్గీకరణను సుప్రీంకోర్టు సమర్థించడం పట్ల ఎంఆర్‌పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రమైన లేపాక్షిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గత 30 ఏళ్లుగా ఎస్‌సి వర్గీకరణ ఆగిపోయిందని, అయితే ఎంఆర్‌పిఎస్ నాయకులు వర్గీకరణపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్‌సి వర్గీకరణ న్యాయ సమ్మతమేనని గురువారం తీర్పు వెల్లడించారు. దీంతో ఎంఆర్‌పిఎస్ నాయకులు లేపాక్షిలో టపాసులు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

లేపాక్షి, ఆగస్టు 1నప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ రెడ్డి రమణమ్మ

మండల కేంద్రమైన లేపాక్షిలో తల్లిపాల వారోత్సవాలను సిడిపిఓ రెడ్డి రమణమ్మ ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ నుండి నంది విగ్రహం వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. నంది విగ్రహం ముందు మానవ హారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ వెంకటచిరంజీవి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమన్నారు. తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ ఆరోగ్యంగా వుంటుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో తల్లి బిడ్డలకు పాలు ఇవ్వకపోతే రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం లేకపోలేదన్నారు. సిడిపిఓ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డపుట్టిన వెంటనే అరగంటలోపు తల్లిపాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తల్లిపాల ప్రాముఖ్యతపై పలు సూచనలు, సలహాలు అందించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో అంగన్‌వాడీ కూడా ఒకటని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వాసుదేవగుప్తా, అంగన్‌వాడి సూపర్ వైజర్లు శ్రీలక్ష్మీ, మంజుల, జయమ్మ, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో ఎంఆర్‌పిఎస్ నాయకుల సంబరాలు...

రాయదుర్గం రూరల్, ఆగస్టు 01 ప్రభాతవార్త:

వినాయక సర్కిల్‌లో సంబరాలు చేసుకుంటున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా గురువారం సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో రాయదుర్గంలో ఎంఆర్‌పిఎస్,బిజెపి, తెలుగు దేశం, దళిత ఉద్యోగ సంఘం, ప్రజా సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక వినాయకసర్కిల్‌లో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడు హరిగోపాల్, బిజెపి నాయకులు వసుంధర, టిడిపి పట్టణాధ్యక్షుడు పసుపులేటి రాజు తదితరులు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణకు ఎన్డీఏ ప్రభుత్వంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు మద్దతుతెలిపిన ప్రధానమంత్రినరేంద్రమోడి, రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 30ఏళ్ల మాదిగల పోరాటానికి సుప్రీం కోర్టు హర్షదాయకమైన తీర్పునిచ్చిందని, మాదిగల బలిదానాలకు, పోరాటాలకు, న్యాయమైన తీర్పు వచ్చిందన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఏబిసిడి వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకారంతెలుపుతూ న్యాయమైన తీర్పును ఇవ్వడం మాదిగలకు ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం వారు టపాలుసులు పేల్చుతూ కేక్‌కట్‌చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్యాస్ కృష్ణ, ఉపాద్యాయ సంఘం నాయకులు దశరథ, ఆర్డీసీ ఎంప్లాయిస్ నాయకులు హెచ్.తిప్పేస్వామి, మాదిగ దండోరా నాయకులు ఎం.ఆనంద్, బిటిపి కృష్ణ, ఏటిఎల్ గోవిందు, తెదేపా, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

03ATP01_03ATP01.qxd 01-08-2024 PM 10:49 Page 1

టైం అంటే టైమ్.. ఇచ్చిన మాట తప్పేది లేదు
- నగరంలో వాడవాడలా పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

నగరంలోని పలు ప్రాంతాల్లో పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఇచ్చిన మాట తప్పేది లేదు.. టైం అంటే టైమ్.. 1వ తేది వచ్చిందంటే.. 6 గంటలకే తలుపు తట్టి పింఛన్లు ఇస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం ఉదయం 6 గంటల నుంచే ఆయన పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్బన్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఆ తర్వాత అరవింద్‌నగర్‌లోని ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలనంతరం పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఎమ్మెల్యే స్వయంగా ప్రతి కాల నీకి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

అనంతపురం నగంరంటలని అరవింద్ నగర్, ఆదర్శ నగర్, హమాలీ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, బుడ్డప్పనగర్, సంగమేష్ నగర్, సూర్య నగర్, కమలానగర్, డిసిఎం ఎస్ రోడ్డు ఏరి యా లలో ప్రతి ఒక్క లబ్దిదారు నితో ఆయన నేరుగా మాట్లాడుతూ.. వారి స్పం దన తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లా డుతూ.. మొదటి రోజే రికార్డు స్థాయిలో పింఛన్లు పంపిణీ చేశామని, ఇది ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఘనత అని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల కైనా ఒకరోజు ఆలస్యంగా వేతనాలు అందుతాయేమో కానీ పింఛన్‌దారులకు మాత్రం కచ్చితంగా 1వ తేది ఉదయం 6 గంటలకు పింఛన్ అందిస్తున్నామని ఆయన తెలిపారు. మొదటి ఐదు సంతకాల హామీలలో ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. మొదటి ఐదు సంతకాల హామీలలో ప్రతి ఒక్కటి నెరవే రుస్తున్నామని మిగిలిన వాటిని కూడా కచ్చి తంగా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పింఛన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేది.. కానీ ఇప్పుడు ఉదయం 6 గంటలకు తలుపు తట్టి ఇస్తున్నామ న్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

పలు డివిజన్లలో పింఛన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే
-నగరంలో వాడవాడలా పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

నగరంలో గురువారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అరవింద్ నగర్‌లోని ఆంజినేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఎమ్మెల్యే స్వయంగా ప్రతీ కాలనీకి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంత పురం నగరంలోని అరవిందనగర్, ఆదర్శనగర్, హమాలీ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, బుడ్డప్పనగర్, సంగమేష్ నగర్, సూర్యనగర్, కమలానగర్, డిసిఎంఎస్ రోడ్డు ఏరియాలలో ప్రతి ఒక్క లబ్దిదారునితో ఆయన నేరుగా మాట్లాడుతూ.. వారి స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. మొదటి రోజే రికార్డు స్థాయిలో పింఛన్లు పంపిణీ చేశామని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనత అని అన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేద ని, కానీ ఇప్పుడు ఉదయం 6 గంటలకు తలుపు తట్టి ఇస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరగనున్న జీపు జాతను జయప్రదం చేయండి

జీపు జాతను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురంజిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జీపుజాత నిర్వహిస్తున్నారు. ఈ జాతను నగరంలోని కేవీఆర్ జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులతో మాట్లాడి అనంతరం ఏఐఎస్ఎఫ్ జాతాను ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పి.నారాయణ స్వామి ప్రారంభించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు, మాజీ యువజన నాయకులు శ్రీరాములు, మాజీ విద్యార్థి నాయకులు రమణయ్య, యువజన నాయకులు అల్లీపీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పి.నారాయణస్వామి ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా విద్యారంగ పసమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా జీపు జాత విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అంజినేయులు, వెంకటేష్ నాయక్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మంజునాథ్, ఉమా మహేష్, జిల్లా కార్యదర్శి సభ్యులు చందు, నవీన్ నాయకులు సమీర్ హర్షవర్ధన్ నాని, కార్తిక్ ఆనంద్ ధనుష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అనంతపురం పట్టణంలోని సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం సమావేశ భవనంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌సుజాత అధ్యక్ష తన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు,మెడికల్ కాలేజ్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్‌పాల్ రవికుమార్, ఐ సిడిఎస్ పిడి డాక్టర్ శ్రీదేవి పాల్గొనడం జరిగింది. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని దీని వల్ల బిడ్డకు వ్యాధి న ఇరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటు వ్యాధులు రాకుండా తోడ్పడుతాయని, బిడ్డ అన్ని దశల్లో నూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల విభాగం అధికారి డాక్టర్ రవికుమార , గైనకాలజీ విభాగం అధికారి డాక్టర్ శంషాద్‌బేగం, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఇన్‌చార్జ్ డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, చిన్నపిల్లల విభాగం డాక్టర్స్ వారి సిబ్బంది ఆసుపత్రికి విచ్చేసిన గర్భవతులు , పాలిచ్చు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

దేశంలోనే గొప్ప పుణ్యక్షేత్రం..గూగూడు కుళ్లాయిస్వామి
- మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

కుళ్లాయిస్వామి పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతి

శింగనమల, ఆగస్టు 1 ప్రభాతవార్త

మత సామరస్యానికి ప్రత్యేకత గూగూడు కుళ్లాయిస్వామి, ఆంజినేయ స్వామి ఆలయాలు. దేశంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా నిలిచాయని, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని నార్పల మండలం గూగూడు గ్రామంలో వెలిసిన కుళ్లా యిస్వామి, ఆంజినేయస్వామి, పెద్దమ్మ స్వాములను కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు ఆమెకు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. కుళ్లాయిస్వామికి చెక్కెరను చదివించి, ఆంజినేయస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మాజీ ఎమ్మెల్యే జొన్న లగడ్డ పద్మావతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అనంతపురం పట్టణంలోని సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం సమావేశ భవనంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌సుజాత అధ్యక్ష తన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు,మెడికల్ కాలేజ్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్‌పాల్ రవికుమార్, ఐ సిడిఎస్ పిడి డాక్టర్ శ్రీదేవి పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రుపాలు తన బిడ్డకు తాగించాలని దీని వల్ల బిడ్డకు వ్యాధి న ఇరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటు వ్యాధులు రాకుండా తోడ్పడుతాయని, బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, బిడ్డ మాన సికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల విభాగం అధికారి డాక్టర్ రవికుమార , గైనకాలజీ విభాగం అధికారి డాక్టర్ శంషాద్‌బేగం, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఇన్‌చార్జ్ డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, చిన్నపిల్లల విభాగం డాక్టర్స్ వారి సిబ్బంది ఆసుపత్రికి విచ్చేసిన గర్భవతులు , పాలిచ్చు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

ఎస్టియు నేత అనారోగ్యంతో మృతి

ఎ.సూర్యనారాయణగౌడ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త .స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్, రాప్తాడు జడ్పిహెచ్ఎస్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎ.సూర్యనారాయణగౌడ్ (60) గురువారం ఉదయం బెంగుళూరులో శంకర్ క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సూర్యనారాయణకు భార్య, కూతురు, అల్లుడు, కొడుకు ఉన్నారు. ఎస్‌టియు మండల నాయకులు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్రట ఉపాధ్యక్షులుగా పని చేసి పోరాటాల్లో పాల్గొన్నారు.

సూర్యనారాయణ మృతికి సంతాపం : ఈ సందర్భంగాసూర్యనారాయణ మృతి ఉపాధ్యాయ సంఘాలకు తీవ్ర మైన లోటని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, రాష్ట్ర నాయకులు సూర్యుడు, చంద్రశేఖర్, శివయ్య చారి కృష్ణమూర్తి తదితరులు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

నగరంలోని 20వ డివిజన్‌లో పింఛన్లు పంపిణీ కార్యక్రమం

పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు ప్రవేశ పెట్టిన నందమూరి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గురు వారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేతుల మీదుగా 20వ డివిజన్‌లో ఉదయం 6:00 గంటల నుండి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ డాక్టర్ పిఎం లక్ష్మి ప్రసాద్‌తోపాటు సచివాలయ ఉద్యో గస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేంద్ర, రామచంద్ర, రుద్రయ్య, నవీన్, జాకీర్, చిన్న, జాకీర్, చిరంజీవి, మారుతి, పోతలరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యం శ్రీరామరక్ష
- ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి
- రామగిరి దిగువతండాలో ఆయుర్వేద వైద్యశిభిరం

వైద్యసేవలు అందించి మందులను అందజేస్తున్న డాక్టర్ కృష్ణవేణి.

పామిడి, ఆగస్టు 01 ప్రభాతవార్త

ధీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద వైద్యం శ్రీరామరక్ష అని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి పేర్కొన్నారు. మండల పరిదిలోని రామగిరి దిగువతండాలో పబ్లిక్ ఆవుట్ రీచ్ ప్రోగ్రాంలో బాగంగా గురువారం ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహణ కల్పించారు. మానవుడు పుట్టుక పూరం నుండే ఆయుర్వేద వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఆయుర్వేద వైద్యంతో రోగాలు మటుమాయం అవుతాయాని తెలిపారు. పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో అన్నిరకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోగాల బారిన పడిన వారిని పరీక్షించి అవసరమైన ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచు పార్వతి, బద్రినాయక్, టిబి సూపర్వైజర్ బాషా, ఆశా కార్యకర్త సునీత తదితరులు పాల్గొన్నారు.

ఫించన్‌దారులందరికి ఫించన్ పంపిణీ చేశాం
పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా.

అనంతపురం రూరల్,ఆగస్టు01ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి,కురుకుంట, కామారుపల్లి,చిన్నంపల్లి పంచాయితీలోని ఫించన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితోను,స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ఫించన్‌ను పంపిణీ చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.కక్కలపల్లి కాలనీ,కక్కలపల్లి పంచాయితీలో 573 పించన్లు ఉండగా అందులో వివిధ ఆనారోగ్యలతో మంచానికి పరిమితమైన 6 మంది ఫించన్‌దారులకు ఒక్కోరికి రూ.15వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.అదే విధంగా కురుకుంటలో 551 ఫించన్లు ఉండగా 6 మందికి రూ.15వేలు,ఫించన్లు,కామారుపల్లి,చిన్నంపల్లి పంచాయితీ కలిపి 508 ఉండగా 6 మందికి రూ.15వేలు ఫించన్లు మంజూరు కావడంతో ఫించన్‌దారులందరికి పంపిణీ చేయడం జరిగిందని ఆ గ్రామాల పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలియజేశారు.

అనంతరం కెకెకాలనీ పంచాయితీకి నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన హిదయతుల్లాను మండల మాజీ కన్వీనర్ జయకృష్ణ,ఎంపిటిపి1,టిడిపి నాయకులు ఆయన చాంబర్‌లో మర్యాదపుర్వకంగా కలసి పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్చం అందిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 01, ప్రభాతవార్త ప్రతినిధి:

పింఛన్ల పంపిణీ కొరకు గురువారం మడకశిర నియోజకవర్గం గుండుమలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి తొలి మహిళా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను విన్నవించుకున్నారు. ముఖ్యంగా 2018లో పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలను కలుపుతూ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపడతామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని గుర్తు చేయడం జరిగిందన్నారు. వెంటనే ఇందు కొరకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే ఓడిచెరువు, అమడగూరు, నల్లమాడ మండలాలకు 2018లోనే నాటి పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి నారాలోకేష్ రూ.100 కోట్లతో సమగ్ర త్రాగునీటి పథకం కొరకు నిధులు మంజూరు చేశారని, 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని నిలిపివేసిందని ఆ పథకాన్ని పునరుద్ధరించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీటి పథకం కొరకు రూ.101 కోట్లు మంజూరైందని, ఆ నిధులు విడుదల చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, పుట్టపర్తిలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి తక్షణం నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఇలా మరిన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి వాటిని సత్వరం పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలియజేశారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం
- ఎంఈఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లప్ప గారి గంగాధర్

ఎల్లప్ప గారి గంగాధర్

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి

ఎస్సీ జాబితాలో ఉన్న 59 ఉపకులాలకు ప్రస్తుతం ఉన్న 15శాతం రిజర్వేషన్లలో విద్యా, ఉద్యోగ సంక్షేమ పథకాల్లో అన్ని ఉప కులాలకు సమన్యాయం జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 1994 నుంచి ఇప్పటి దాకా 30 సంవత్సరాల పాటు నిరంతర పోరాటం చేయ డం ద్వారా అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు గురువారం న్యామైన ధర్మమైన పోరాటాన్ని గుర్తించి న్యామైనదని ఆయా రాష్ట్రాలు వర్గీకరణ చేయవచ్చని తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము. ఇదే క్రమంలో ఎస్సీ వర్గీకరణ అమలుపరిచే దిశగా ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖత వ్యక్తం చేయడం మరింత సంతోషాన్ని కలిగించిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన కుంచెపు గంగాధర్

మినరల్ వాటర్ ప్లాం ట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

వాటర్‌ప్లాంట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

శింగనమల, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్‌ప్లాంట్‌ను బిజెపి, ఓబిసి జిల్లా నాయకులు కుంచెపు గంగాధర్ ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు మాజీ సర్పంచు రహంతుల్లా, గోగుల నాగభూషణ, మాజీ బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివా సులు, జయసింహా, ఆంజినేయులు, మల్లెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయులను అరెస్టు చేసిన ఎస్ఐ

పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన దృశ్యం

శింగనమల, ఆగస్టు 1 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డిఎస్పీ పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని తరిమెల గ్రామ శివారులో పెన్నా నదిలో పేకాట శిభిరం నిర్వహిస్తున్నారన్న సమా చారం మేరకు తన సిబ్బందితో కలిసి ఎస్ఐ దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను పట్టుకు న్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్‌తెలిపారు. వారి వద్ద నుంచి 18,370 రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పర్చినట్లు ఆయన తెలిపారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు
- తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్

శింగనమల, ఆగస్టు 1 ప్రభాతవార్త

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేది నుంచి 7వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని అన్ని గ్రామ ఆరోగ్య కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లిపాలప్రాముఖ్యత, అపోహలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్, హెల్త్ సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినేవారు లేక..వేదన తీరక..!

(మొదటి పేజీ తరువాయి) కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని ప్రభుత్వ వ్యవస్థ మీద తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాడు. ఃతన చెల్లి పెళ్లి కోసం తమ నానమ్మ పేరు మీద ఉన్న భూమిని చూసుకొని పెద్దపేటకు చెందిన సద్దామ్ అనే యువకుడు అప్పులు తీసుకొచ్చాడు. చేసిన అప్పుల ఒత్తిడి ఎక్కువ అవడంతో మిగులు భూములుగా ఉన్న సదరు భూమిని ఆన్‌లైన్ చేయమని, ఆ భూమిని విక్రయించి అప్పులు తీరుద్దామని అన్ని ఆధారాలు సమర్పించినా వేదన తీరడం లేదని బాధితుడు వాపోతున్నాడు. ఃరాయలచెరువుకు చెందిన ఆదిగౌని సుంకమ్మ, కాడే లలితమ్మ తదితరులు తమ భూ సమస్యలు పరిష్కరించమని నెలల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సాంకేతిక సమస్యలను సాకుగా చూపుతూ కాలయాపన చేస్తున్నారే గాని సమస్యలు పరిష్కరించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిపోవడం లేదని బాధితులు వాపోతున్నారు.

ఃతీరు మారని అధికారులు..! తీరు మారని అధికారులతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు నిరాశే మిగులుతోంది.అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, ఒకరి పరిజ్ఞానం మీద మరొకరు విమర్శలు గుప్పించుకోవడం, ఒకరు తయారు చేసిన నివేదిక మీద మరొకరు కొర్రీలు వేయడం, కొందరు వీఆర్వోల మీద అధికారులకు నమ్మకం లేకపోవడం వంటి సమస్యలతో సాధారణ ప్రజలు సతమతం అవుతున్నారు. సాధారణంగా ఎన్నికల తంతు ముగియగానే యంత్రాంగం సాధారణ విధులపట్ల దృష్టి సారించాలి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ప్రజా సమస్యల దస్త్రాలన్నీ పక్కన పెట్టేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే అదనుగా కిందిస్థాయి సిబ్బంది సైతం పనులు పూర్తి చేసేందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత పర్యవేక్షక అధికారులు సీట్లలో లేకపోవడంతో ఎవరికి వారు వేళలు పాటించడం లేదనే వాదనలు కూడా ఉన్నాయి. దరఖాస్తులు, అనుమతులు, ధృవీకరణ పత్రాలపై సంతకాలు చేయాల్సిన వారిలో కొందరుంటే కొందరు అందుబాటులో లేకపోవడంతో పాలన మూలకు చేరిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాడికి తహసీల్దార్ కార్యాలయంలో గాడితప్పిన పాలనను ఉన్నతాధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి గాడినపెట్టాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.

సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కుటుంబ సభ్యులు

సీఎంకు స్వా

04ATP01_04ATP01.qxd 01-08-2024 PM 10:30 Page 1

ఎంత కష్టమైనా ఇచ్చినమాటను నిలబెట్టుకుంటాం

- పండుగలా పెన్షన్ల పంపిణీ - సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కదిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎంత కష్టమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి మున్సిపల్ పరిధిలోని 13, 14, 15 వార్డులలో టిడిపి నాయకులతో ఎమ్మెల్యే కందికుంట కలిసి ఇంటింటా లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పెంచిన పింఛన్‌ను అందజేస్తున్నారన్నారు. ప్రజల మధ్య పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుండటం హర్షించ దగ్గ విషయమన్నారు. బాబు ఆలోచన పేదల కోసమని, వారి కళ్లల్లో ఆనందం ప్రస్ఫుటంగా కనపడుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా చరిత్రలో నిలవబోతోందని, వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు మనోధైర్యం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. 55రోజుల్లో రెండోసారి పెన్షన్‌పంపిణీ ఉదయం 6 గంటల నుంచే మధ్యాహ్నం 2 గంటల్లోపు 100 శాతం పూర్తి చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాబు వస్తేనే రాష్ట్రంలో మంచి పరిపాలన ఉంటుందని, ప్రజలు గ్రహించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే అమలు చేస్తున్నామని ఇచ్చిన ప్రతిమాట, హామీని భవిష్య త్తులో వందశాతం అమలు చేస్తామని కందికుంట స్పష్టం చేశారు. కార్యక్ర మంలో 13, 14, 15 వార్డుల టిడిపి ఇన్‌చార్జ్‌లు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్ రంగారెడ్డి, ఆల్ఫా ముస్తఫా, ఫయాజ్ బాషా, నాయకులు బావు ద్దీన్, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

పండుగల పెన్షన్ల పంపిణీ

- ఎంత కష్ట మైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 1 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎంత కష్టమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం, తమ ప్రభుత్వం చేస్తోందని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పండుగలా పెన్షన్ల పంపిణీ లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి అధికారులు, నాయకులు వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ నేతలు అధికార యంత్రాంగంతో పెన్షన్ల పంపిణీ చేయడం సాధ్యం కాదన్నారని, తొలిరోజే రెండుమూడు గంటల్లోపే పెన్షన్ల పంపిణీ చేయడం సాధ్యమని తాము నిరూపించామన్నారు. సరైన సమయంలో లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందిం చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ జడ్పిటిసి శాలిని, గోరంట్ల మారుతినాయుడు, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, మాసుల్ చంద్రమోహన్, కాయల రమణయాదవ్, చెండ్రాయుడు, ఎరిస్వామి, అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దివ్యాంగునికి పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టిడిపి నేతలు

.తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

- మంత్రి సత్యకుమార్ యాదవ్

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

ధర్మవరం, ఆగస్టు 1 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం సాయినగర్‌లోని ప్రభుత్వ యుపిహెచ్‌సిలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిపాలు అమృతంతో సమానమని కావున ప్రతి ఒక్కరూ తల్లిపాల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం ఇటు తల్లికి, వాటిని తాగడం అటు బిడ్డకు చాలా మేలు చేస్తుందన్నారు. తల్లిపాలు తాగడం వలన బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పాలివ్వడం వల్ల తల్లి బిడ్డల మధ్య బంధం కూడా బలపడుతుందన్నారు. తల్లిపాలపై అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏటా వారోత్సవాలను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

- పింఛన్‌దారులు ఇబ్బంది పడకూడదనే పెంచిన మొత్తాన్ని ఇంటివద్దకే పంపిణీ

పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వారి అవసరాలను గుర్తించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా ఒకటో తారీఖునే పెంచిన ఎన్టీఆర్ భరోసా భత్ర పింఛన్ మొత్తాన్ని అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, మున్సిపాలిటీ పరిధిలోని కొత్త ఎస్సీ కాలనీలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 3వేలు ఐదేళ్లకు పెంచారని, కానీ ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా ఒకేసారి 4వేలకు పెంచి ఇంటి లబ్దిదారులకు ఇంటి వద్దకే ఇచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికి, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు.

బావ కవులలో బాలగంగాధర్‌తిలక్ అభ్యుదయ కవి

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో

బావ కవులలో బాలగంగాధర్‌తిలక్ అభ్యుదయ కవి అని అనంత సాహితీ ప్రస్థాన అధ్యక్షులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి కొనియాడారు. గురువారం స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్‌లో తెలుగువెలుగు సాహితీ సంస్థ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ ఎంతో సుకుమారుడని అతని కవిత అంత నిశితమైందని అనంత సాహితీ ప్రస్థానం అధ్యక్షులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి తెలిపారు. దేవరకొండ బాలగంగాధర్‌తిలక్ (1921-1966) ఒక ఆధునిక తెలుగు కవి అని బావుకత, అభ్యుదయం ఇతని కవిత్వంలో ముఖ్య లక్షణాలనీ టివి రెడ్డి ప్రసంగించారు. ఇతను కవి, కథకుడు నాటకకర్త అని గుర్రం జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి ఉపన్యసించారు. భాష ఎంత మెత్తనిదో బావాలు అంత పదునైనవి అని ఎస్‌కెయు తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర అన్నారు. సంఘ వంచితుల పట్ల ఎంత కారుణ్యమో సంఘ దురన్యాయాల పట్ల అంత క్రోధం. తిలక్‌కు తెలుగు, ఇంగ్లీష్‌లో చక్కని పాండిత్యం వుంది, ప్రాచీనాధునిక పాశ్చాత్య సాహిత్యంలో చాలా భాగం అతనికి కరతలామలకమని తెలుగులో పద్య సాహిత్య పరిశోధకులు పూజారి ఈరన్న పేర్కొన్నారు. తెలుగు వచనం గాని, పద్యంగాని ఎంతో బాగా వ్రాసినాడని ఉమార్ అలిషా సాహిఇ సంస్థ అధ్యక్షులు షేక్‌రియా జుద్దీన్ తెలి పారు. సుతి మెత్తని వృత్త కవి తతో ప్రారంభించినా అధునిక జీవితా న్ని అభివర్ణించడాన్ని వృత్త పరిధి చాలక వచన గేయాన్ని ఎన్నుకు న్నాడని చెట్ల ఈరన్న తెలిపారు. తిలక్ చేతిలో ఒకానొక ప్రత్యేకతను నైశిత్యాన్ని సంతరించుకుంది. సౌందర్యాన్ని సేకరించుకుందని ఆసరా పాండే షన్ ఆకుల రఘురామయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాలాంధ్ర విశ్రాంత మేనేజర్ చెట్ల ఈరన్న, సిఎన్ శ్రీనివాసులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెట్ల ప్రవీణ్, పాటిల్ హరీష్, విశ్రాంత తెలుగు పండితులు శ్రీనివాసులు, అల్తాఫ్, ఆదేన్న, ఆర్టీసి విశ్రాంత ఉద్యోగి కెఎల్ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చెట్ల ఈరన్న, శ్రీనివాసులును సన్మానంచిన దృశ్యం

సిఎం పర్యటనలో పాత్రికేయుల అగచాట్లు

- కొద్ది దూరం ట్రాక్టర్‌లో ప్రయాణం - ఆటంకం కలిగించిన పోలీసులు

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామంలో గురువారం సాయంత్రం పర్యటించారు. సిఎం పర్యటన న్యూస్ కవరేజ్ కోసం ఆసక్తితో వెళ్లిన పాత్రికేయులకు నిరాశ ఎదురైంది. అనంతపురం నుండి అధికారులు ఇచ్చిన పాస్‌లతో ప్రత్యేక బస్సులో గుండుమలకు పాత్రికేయులు వెళ్లారు. సిఎం పాల్గొనే ప్రజావేదిక సమీప ప్రాంతానికి వెళ్లకుండా కిలోమీటర్ దూరంలోనే పోలీసు అధికారులు బస్సును నిలిపివేశారు. దీంతో ఆ ప్రాంతం నుండి అటువైపు వస్తున్న ట్రాక్టర్‌లో పాత్రికేయులు తప్పని పరిస్థితుల్లో సిఎం ప్రోగ్రాంకు వెళ్లాల్సి వచ్చింది. ట్రాక్టర్‌లో కూడా వెళ్లకుండా అక్కడున్న పోలీసులు అడ్డుకోవడంతో అటువైపు వస్తున్న జిల్లా ఎస్‌పి అనుమతి ఇవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకుని ముందుకు కదలాల్సి వచ్చింది. ఇదే సమయంలో నాలుగు ప్రముఖ ఛానెల్స్ వారికి కూడా పాస్ ఇవ్వకపోవడంతో సిఎం ప్రోగ్రాం కవర్ చేయలేకపోయారు. మొదట్లో వారికి పాసులు ఇవ్వాలని బావించి అనుమతి ఇచ్చినా ఆ తరువాత ఆ పేర్లు కొట్టివేసినట్లు తెలియ వచ్చింది.

ట్రాక్టర్‌లో వెళుతున్న విలేకరులు

రవాణా సౌకర్యం కోసం రోడ్డుపై పాత్రికేయులు ఎదురుచూస్తున్న దృశ్యం

రాష్ట్ర వ్యాప్తంగా 65లక్షల మందికి రూ.2,700కోట్లు ఫించన్లు అందించిన ఘనత చంద్రబాబునాయుడిది....ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, ఆగస్టు 01 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 1వతేదీనే దాదాపు 65లక్షల మంది ఫించన్ దారులకు రూ.2,700కోట్లు నగదును ఫించన్ దారులకు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటా తిరుగుతూ ఫించన్ల లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఏన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా రెండోసారి పెంచిన పెన్షన్లను లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు. గత నెలలో రూ.7వేలు పెంచి ఆసొ మ్మును లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. గతంలో చంద్రబా బునాయుడి 2014-19హయాంలో రూ.200 ఉన్న ఫించన్‌ను ఒకేసారిగా రూ.1000 పెంచిన చరిత్ర చంద్ర ్బాబుదే నన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనలో రూ.2000ఉన్న ఫించన్లను రూ.3000వేలు చేయడానికి ఐదు సంవత్సరాలు పాటు ఊరించి ఊరించి మోసం చేసిన ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వమని దూయ్యబట్టారు. ఘోర ప్రభావం చెందిన జగన్‌మోహన్‌రెడ్డి గెలిచి రెండు నెలలు కూడా కూడా పూర్తికాని టిడిపి ప్రభు త్వం పై అసత్యప్రచా రాలు చేస్తున్నారని, దీనిని ప్రజలందరూ గమనిస్తు న్నారన్నారు. జగన్‌మోహ న్‌రెడ్డి వక్రబుద్ధి మారక పోతే రాబోవు రోజుల్లో ఉన్న సీట్లు కూడా ఊడిపోయే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో వైసీపీ పార్టీ కనుమ రుగయ్యే అవకాశం కూడా ఉందని ఆయన విమర్శించారు. క్షచ్చితంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమికి మరో 20సంవత్సరాలు ఆంధ్రద్రేశ్ రాష్ట్రంలో డోకా ఉండదని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం అధ్యక్షుడు మంజునాథగౌడ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్ ప్రశాంతి, టిడిపి పట్టణాద్యక్షుడు పసుపులేటి రాజు, పొరాళ్ల పురుషోత్తం, టంకశాల హనుమంతు, అంజి, రాయల్ రమేష్, వార్డు ఇన్‌చార్జ్‌లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫించన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా వీడ్కోలు

పుట్టపర్తి ఆగష్టు 01 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సత్యసాయి జిల్లా పర్యటనకు వచ్చిన అనంతరం సత్యసాయి విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం మడకశిర మండల కేంద్రంలోని గుండుమలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్‌లో సాయంత్రం 06:05 గంటలకు సత్యసాయి విమానాశ్రయానికి చేరు కున్నారు.అక్కడ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, అనంతపురం ఎస్పి మురళీకృష్ణ,డిఆర్ఓ కొండయ్య,తో పాటు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతంతో పాటు వీడ్కోలు పలికారు.అనంతరం 6;15 గంటలకు పుట్టపర్తి నుండి ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

నిరాశకు గురైన తెలుగు తమ్ముళ్లు ; తమ అభిమాన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పుష్పగుచ్చాలు అందించాలని ఆశించిన తెలుగు తమ్ముళ్లకు నిరాశే ఎదురైంది. విమానాశ్రయంలోకి ప్రవేశానికి పో లీసులు అనుమతించలేదు. దీంతో ఒక దశలో టిడిపి నాయ కులు పోలీసులకు మధ్య వాగ్వా దాలు జరిగా యి.పోలీ సులు అనుమతించక పోవడంతో తెలుగు తమ్ముళ్లు నిరాశతో వెనుతిరిగారు.

విమానాశ్రయంలో చంద్రబాబుతో ఆర్జే రత్నాకర్.

సంక్షేమ ప్రధాత సిఎం చంద్రబాబు

- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తాం - కోలాహలంగా ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ - ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 1, ప్రభాతవార్త : టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను పెం చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల్లో భరోసా నింపి సంక్షేమ ప్రధాతగా మన్ననలు పొ ందు తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూ రరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి అన్నారు. గురు వారం ఓడీచెరువు మండ లంలోని డబురువారిపల్లిలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే, మాజీ మంత్రి లబ్ధిదారులకు పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ అందుకున్న అవ్వతాతలు చంద్రబాబు పింఛన్‌ను రూ 4వేలు పెంచి తమ జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఎవరిమీద ఆధారపడకుండా చంద్రబాబు అందించే పింఛన్‌తో మందులు, ఇతర అవసరాలకు ఉపయో గించుకుంటామని ఆనందబాష్పాలు కార్చారు. అనంతరం ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు మా ట్లాడుతూ.... వృద్ధులు, వికలాంగుల జీవితాలకు భరోసా ఇవ్వాలన్న మంచి ఉద్దేశ్య తో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ అన్న నంద మూరి తారక రామా రావు మొట్టమొదటిసారిగా పింఛన్‌ను అందచేశారన్నారు. అన్న తారక రాముని స్ఫూర్తితో సిఎం చంద్రబాబు నాయుడు రూ 4వేలు పెంచి పేదల జీవితాల్లో సంక్షేమ కాంతులు వెలిగించాడన్నారు. దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభు త్వం ఇవ్వని విధంగా వృద్ధులకు రూ 4వేలు, వికాలాంగులకు రూ 6ఎ ేలు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు 10వేలు, డయాలసిస్ రోగులకు రూ 15వేలు పెంచి ఆత్మబంధువయ్యాడన్నారు. అవ్వాతాతకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా, అక్కా చెల్లికి ఇంటి పెద్దన్నయ్యలా అండగా నిలబడ్డాడన్నా రు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడే లక్ష్యంగా ప్రభుత్వ ముందుకు వెళుతోందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధ్యే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలుకు చంద్రబాబు తీవ్ర కసరత్తు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సింధూరరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనం తరం ఓడీచెరువు మండల కేంద్రంలో ఖాజీ సాదిక్‌వలి, జౌళి బాబా ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన 60 కేజీల కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి పంచిపె ట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పీటిసి పిట్టా ఓబుళరెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, నాయకులు తుమ్మల మహు బూబ్‌బాష, జెరిపిటి అంజి నప్ప, నిజాం, జౌళి బాబా, మండోజి ఆరీఫ్‌ఖా న్, షబ్బీర్, చాంద్‌బాష, శ్రీనివాసులు, సౌదీ నాగరాజు, మస్తానమ్మ, కరుణా కర్‌రెడ్డి, ఎద్దుల శివారెడ్డి, సన్నగాల్ల గంగాద్రి, ఆనం ద్‌రెడ్డి, నరసింహారెడ్డి, అనిల్, తలారి జగదీష్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

కోక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

- రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు హెచ్ రామచంద్ర

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకఱను సమర్తిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనది.ఎస్సీ వర్గీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీలలో ఉప కులాలు అందరికీ సమాన వాటా దక్కినప్పుడు సమాన అభివృద్ధి జరిగిన సామాజిక న్యాయం సిద్ధిస్తుంది. గత 30 సంవత్సరాలు మాదిగ దండోరా ఆధ్వర్యంలోజరిగినటువంటి విరోచితమైన ఉద్యమం ఫలితంగా వచ్చిన తీర్పు ఈ ఉద్యమానికి సమాజంలో అన్ని రాజకీయ పార్టీలు అన్ని మతాలు అన్ని కులాలు అన్ని వర్గాలు సమర్థిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా రాయలసీమ అధ్యక్షులు అక్కులప్ప, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడుడ్రైవర్ నాగన్న, రామతీర్థ నారాయణస్వామి, జయ రాము తదితరులు పాల్గొన్నారు.

మడకశిర మండలం గుండుమల గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న హాజరైన దృశ్యాలు



మిల్లెట్స్ వంటలతో ఆరోగ్యం పదిలం

- రాగి రొట్టె అంటే ఇష్టం - రాగి రొట్టెను తయారు చేసి వడ్డించిన ఎమ్మెల్యే సింధూర

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 1, ప్రభాతవార్త : మిల్లెట్స్ వంటలతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. గురువారం ఓడీచెరువు మండల పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు బూదిలి ఓబుళరెడ్డి ఇంట్లో ఆల్పాహారం స్వీకరించారు. ఇదే సందర్భంలో ఎమ్మెల్యే పల్లె సింధూరెడ్డి తనకు ఇష్టమైన రాగిరొట్టను తయారు చేసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, ఇతరులకు వడ్డించారు. రాగి రొట్టె తయారు చేయాలంటే ఎంతో అనుభవం ఉన్న మహిళలు మాత్రమే చేయగలరు. కానీ ఏ అనుభవం లేదు, పల్లెటూరు అసలే కాదు చిన్నపట్టి నుంచి వంట మనుషులు ఉండే ఎంతో ఉన్నత కుటుంబ నేపథ్యం గల కేరళ మాజీ డీజిపి శంకర్‌రెడ్డి కుమార్తెగా పుట్టిన ఈమె ఏనాడు వంట చేయలేదు. అంతే కాకుండా ఎంటెక్ చదివిన ఉన్నత విద్యావంతురాలు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కోడలు అంటే మహిష్మతి సామ్రాజ్యానికి మహారాణి లాంటి వ్యక్తి. ఏనాడు వంట చేయని ఈమె రాగి రొట్టె తయారు చేసి అందరి వడ్డించి అందరినీ ఆశ్చర్య చకితులను చేశారు. రాగి రొట్ట అంటే తనకు చాలా ఇష్టమని, రాగుల్లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయని ఎమ్మెల్యే సింధూర తెలియచేశారు. ప్రతి ఒక్కరూ మిల్లెట్స్‌ను ఆహారంలో ఒక భాగంగా తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

రాగిరొట్టె తయారు చేస్తున్న ఎమ్మెల్యే